నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
6 మార్చి 2026

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా

అధికారులు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



సంగారెడ్డి బ్యూరో, మార్చి 5 (నినాదం)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల పాటు చేపట్టనున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ఆదేశించారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక పై జిల్లాలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రత్యక్ష సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భముగా ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి దిశానిర్దేశంచేసారు .

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా పథకాలు అమలు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. ప్రతి జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని సూచించారు.

పది అంశాలపై ప్రత్యేక కార్యాచరణ --- మార్చి 06 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. 1) మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, సమయానుకూల సేవ లందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి–పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో దెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

2)ఏప్రిల్ 6నుండి ఏప్రిల్ 11, వరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.

3) ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు పోలీస్ శాఖ , రవాణా శాఖల ఆధ్వర్యంలో రహదారి నియమాలపై అవగాహన, ప్రమాద స్థలాల గుర్తింపు, విద్యార్థుల్లో రహదారి, రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్ –సీటెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపడతారు.

4) ఏప్రిల్ 20 నుండి 25 వరకు సంక్షేమ పథకాల అమలు అంశంపై ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ సంక్షేమ పథకాల లబ్దిదారుల గుర్తింపు, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, హాస్టళ్లలో పరిశుభ్రత, గృహపథకాల పురోగతిపై పర్యవేక్షణ చేస్తారు. లబ్దిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

5)ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు బాలల రక్షణ – మత్తు పదార్థాలకు నిరాకరణ , పిల్లల భద్రతపై అవగాహన, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై కార్యక్రమాలు, సహాయ కేంద్రాల ప్రచారం, పాఠశాలల్లో వ్యతిరేక కమిటీలు ఏర్పరచడం, ఏర్పాటు , అవగాహన కార్యక్రమాల చేపట్టాలి

6)మే 4 నుండి మే 9 వరకు రైతులు వ్యవసాయం అంశంపై రైతులకు పంట సూచనలు, బీమా—సహాయ పథకాల వివరణ, మట్టి విశ్లేషణ, సాగునీటి—విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కార చర్యలు చేపడతారు.ఎరువులు, విత్తనాల లభ్యత, పొగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

7)మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థులు హాజరు, మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, వసతి పాఠశాలలో శుభ్రత, పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

8) మే 18 నుండి మే 23 వరకు యువత , క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, యోగా, ఉపాధి మేళా, కళాశాలల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

9) మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, పోషణ అవగాహన, బాల్య వివాహాలను నిరోధించడం ,మహిళల భద్రత, వృద్ధులకు వేగవంతమైన సేవల వంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

10) జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై ప్లాస్టిక్ నిషేధం, మొక్కల సంరక్షణ, వన మహోత్సవ ఏర్పాట్లు, పర్యావరణ అవగాహన ర్యాలీలు, పాఠశాలల్లో పోటీలు నిర్వహిస్తారు.

ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6 న మెదక్ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు.

ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు ,జడ్పీ సీఈఓ జానకిరెడ్డి , జిల్లా వ్యవసాయాధికారి డా' శివప్రసాద్ , డీఆర్డీఓ జ్యోతి ,డీడబ్ల్యూఓ లలితకుమారి , జిల్లా వైద్యాధికారి డా' వసంతరావు , హౌసింగ్ పీడీ చలపతిరావు , మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు ,ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక మహిళల ఉపాధిపై పాలకుల దాడి

హక్కుల రక్షణకై పోరాడుదాం
ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై గీత

వికారాబాద్, మార్చి 5(నినాదం):

దేశవ్యాప్తంగా శ్రామిక మహిళ ల ఉపాధిపై దాడులు విచ్చల విడిగా పెరిగిపోయాయి ప్రధాని మోడీ రాజ్యంలో మహిళలపై లైంగిక దాడులు అధికమైయ్యాయని ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై గీత ఆందోళన వ్యక్తం చేశారు. హంతకులను, నేరస్తులను బిజెపి, ఆర్ఎస్ఎస్, పార్టీ అనుచరులు పూలదండలేసి ఊరేగింపులు చేస్తున్నారని శ్రామిక మహిళల ఉపాధిపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా శ్రామిక మహిళలు పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద ప్రగతిల మహిళా సంఘం పిఓడబ్ల్యూ మార్చి 8 పిలుపు పోస్టర్లను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1975లో ఐక్య రాజ్యసమితి నిర్ణయం మేరకు ప్రపంచవ్యాప్తంగా మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళల పోరాట దినోత్సవం నిర్వహిస్తున్నారని 51 సంవత్సరాలుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కుంటున్నా మహిళల ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని ఆమె అన్నారు. బ్రాహ్మణీయ, పురుషాధిక్య సమాజంవైపు సతీసహగమనం వైపు మనుధర్మ శాస్త్రం, మతోన్మాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు బిజెపి దాని అనుబంధం సంస్థలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. నేడు ఉపాధి హామీపథకాన్ని విబిజి రాంజీ పథకంగా మార్చారని, వికసిత భారత్, గ్యారెంటీ ఫర్ రోజ్గార్, అజీవికా మిషన్ గ్రామీణ, అమృత్ భారత్,ఉద్యోగ భారత్, బేటి బచావో బేటి పడావో,మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా,అచ్చే దిన్, స్వావలంబన అంటూ ఆత్మ నిబ్బర్ పేరుతో దేశాన్ని, సంస్థలను,వ్యవసాయ రంగాన్ని,అడవులను, ప్రజల సొమ్మును కార్పొరేట్ సంస్థలకు అమ్ముకోవడమే కర్తవ్యంగా మోడి ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. స్త్రీ పురుష సమానత్వంకై శ్రామిక మహిళల ఉపాధి పై జరిగే దాడికి వ్యతిరేకంగా మహిళల హక్కుల సాధనకు 501 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కమిటీ పిలుపునిచ్చిందని ఈ నేపథ్యంలో 51 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవ సభలను నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు అర్జీల, గాయత్రి ,సునీత,మమత, సునిత, లక్ష్మీ,సత్యమ్మ,అంజమ్మ, మున్నీ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి ఆరోగ్య రక్ష ముఖ్యమంత్రి సహాయ నిధి

బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

కుత్బుల్లాపూర్, మార్చ్ 5 (నినాదం)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పీ విప్ కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకము ద్వారా మంజూరు చేయించిన సుమారు 2.75 లక్షల విలువైన ఎల్ఓసి పత్రాలను చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ప్రజా నాయకుడు, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అని, ఆర్థిక ఇబ్బందులతో వైద్య సహాయం కోసం ఎదురుచూసే నిరుపేదలకు మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సదుపాయాన్ని అర్హులైన పేదలు సద్వినియోగపరచుకోవాలని సూచించారు. అందులో భాగంగా రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన రాజబోయిన సాయిరాం తండ్రి చంద్రయ్య కు రూ.2 లక్షలు మంజూరు కాగా,సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన జలనీల రాములు తండ్రి కిష్టయ్య కు రూ.75వేలు (డెబ్బై ఐదు వేల రూపాయలు) మంజూరయ్యాయని వాట్ ఇస్ సంబంధించిన ఎల్వోసీ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఎర్వ శంకరయ్య, నాయకులు ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, ఏరువ సాయి కిరణ్ (బంటి) తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవే లక్ష్యంగా మాదిరి పృథ్వీరాజ్

మూడు తరాలుగా ప్రజాసేవలో నిమగ్నమైన మాదిరి పృథ్వీరాజ్ కుటుంబం

పటాన్చెరు మార్చ్ 5 నినాదం న్యూస్

పటాన్చెరులో రాజకీయ రంగం మరోసారి ఉత్సాహంగా మారింది. ఆ ప్రాంతానికి చెందిన మాదిరి పృథ్వీ రాజ్ ప్రజాసేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ, ఈసారి బీ ఆర్ ఎస్ తరఫున కార్పొరేటర్ ఎన్నికల బరిలో నిలవాలని నిర్ణయించుకున్నారు. చిన్ననాటి నుంచే ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వారి మధ్యే పెరిగిన ఆయన, సమాజానికి ఉపయోగపడే మార్గాన్ని ఎంచుకోవాలని సంకల్పించారు. పృథ్వీ రాజ్ విద్యాభ్యాసాన్ని కూడా సమర్థంగా పూర్తి చేశారు. ప్రజాసేవ చేస్తూనే కష్టపడి న్యాయ విద్యను అభ్యసించి పట్టా పొందారు. విద్యతో కూడిన సేవాభావం సమాజానికి మరింత మేలు చేస్తుందని ఆయన నమ్మకం. న్యాయంపై ఉన్న అవగాహన ప్రజల హక్కులను కాపాడటానికి ఉపకరిస్తుందని భావించి ఆ దిశగా శ్రమించారు. పృథ్వీ రాజ్ కుటుంబానికి గ్రామ సేవలో గొప్ప సంప్రదాయం ఉంది. ఆయన తాత గతంలో గ్రామ సర్పంచ్‌గా పనిచేసి

ప్రజల మనసులు గెలుచుకున్నారు. నిస్వార్థ సేవ, నిబద్ధత, న్యాయబద్ధతతో గ్రామాభివృద్ధికి కృషి చేశారు. ఆ మార్గాన్ని అనుసరిస్తూ పృథ్వీ రాజ్ తండ్రి కూడా సర్పంచ్ బాధ్యతలు నిర్వహించారు. ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా తీసుకుని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అంతేకాకుండా, ఆయన తండ్రి స్థాపించిన ఎమ్ డి ఆర్ సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సంస్థ ద్వారా పేదలకు ఆర్థిక సహాయం,అనాధ సేవలకు అంత్యక్రియలు నిర్వహించడం,విద్యార్థులకు విద్యా సహకారం, అవసరమైన వారికి వైద్య సహాయం అందిస్తున్నారు. యువతకు ఉపాధి మార్గాలపై మార్గనిర్దేశం చేస్తూ, వారి ప్రతిభను వెలికితీయడానికి కృషి చేస్తున్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారికీ తోడ్పాటు అందిస్తూ, అవసరమైన చోట అండగా నిలుస్తున్నారు. ఈ సేవా సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్తూ పృథ్వీ రాజ్ కూడా తన తాత, తండ్రుల అడుగుజాడల్లోనే నడుస్తున్నారు. ప్రజల మధ్య ఉండటం, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, వెంటనే స్పందించడం ఆయన లక్షణాలు. కాలానుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, యువతకు మంచి అవకాశాలు కల్పించాలని, మహిళల సాధికారతకు తోడ్పడాలని ఆయన సంకల్పించారు. పటాన్చెరును అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించాలని, ప్రతి ఇంటికీ సంక్షేమం చేరేలా కృషి చేయాలని పృథ్వీ రాజ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజల ఆశీర్వాదంతో సేవా మార్గంలో ముందుకు సాగుతూ, సమాజానికి మరింత మేలు చేయాలని ఆయన సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలతో మమేకమై, నిస్వార్థ సేవను ధ్యేయంగా తీసుకుని ఆయన చేపట్టిన ఈ ప్రయాణం పటాన్చెరుకు కొత్త దిశను అందించనుంది.

సైనిక స్కూల్ ఎంట్రన్స్ పరీక్షా ఫలితాల్లో క్రాంతి కీన్ అకాడమీ సత్తా

టాప్ మార్కులతో.... 30 మంది విద్యార్థుల విజయ దుందుభి

జవహర్ నగర్/దమ్మాయిగూడ, మార్చి 5 (నినాదం):

దేశవ్యాప్తంగా నిర్వహించిన సైనిక స్కూల్ ప్రవేశ పరీక్ష (ఏఐఎస్ఎస్ఈఈ) 2026 పరీక్షా ఫలితాల్లో దమ్మెగూడ క్రాంతి కీన్ అకాడమీ విజయ దుందుబి మోగించింది. ఈ పరీక్షల్లో అకాడమీకి చెందిన విద్యార్థుల్లో 260 కంటే ఎక్కువ మార్కులు 30 మంది విద్యార్థులు సాధించడం విశేషం. గత 20 సంవత్సరాలుగా విద్యారంగంలో అనేక సేవలు అందిస్తున్న క్రాంతి కీన్ అకాడమీ నాయకత్వం విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా క్రాంతి కీన్ అకాడమీ ప్రిన్సిపల్ మాట్లాడుతూ సైనిక్ స్కూల్లో సీబీఎస్ఈ విధానంలో నాణ్యమైన విద్యతో పాటు ఆర్మీ ఓరియంటెడ్ ట్రైనింగ్ ఇవ్వబడుతుందని క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను, నైతిక విలువలను, సామాజిక లక్షణాలను, అభివృద్ధి చేస్తూ దేశ రక్షణ రంగానికి భవిష్యత్ నాయకులను తయారు చేయడంలో సైనిక స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. క్రాంతి కీన్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ మార్కుల సాధించడం గర్వంగా ఉందన్నారు. ఏఐఎస్ఎస్ఈఈ 2026 ఫలితాల్లో వరుసగా శౌర్య (381మార్కులు), ప్రతీక్ యాదవ్ (276 మార్కులు), శ్రీ వాస్తవ రెడ్డి (376 మార్కులు), ఫల్గుణి(276 మార్కులు), ధ్రువ తేజ్ (272 మార్కులు), అన్షు మన్ (272 మార్కులు), నిహాల్(270 మార్కులు) యశ్ దీప్ (270 మార్కులు) సాధించారని ఈ ఫలితాలు మా అకాడమీకి గర్వకారణం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ర్యాంకులతో విజయ దుందుభి మోగిస్తామని తెలిపారు.

సెలూన్ షాప్‌ల బంద్ విజయవంతం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

భూపాలపల్లి పట్టణ నాయి బ్రాహ్మణ కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని సెలూన్ షాపులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. వృత్తి గౌరవం, ఐక్యత హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ బంద్‌ను పాటించినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ, జిల్లా అధ్యక్షులు సభ్యుల సమక్షంలో స్థానిక ఎమ్మెల్యేకు ఫోన్ ద్వారా సంప్రదించి, "పింక్ అండ్ బ్లూస్ సెలూన్ షాపు" అంశంపై జరిగిన పరిణామాలను వివరించి న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. ఈ విషయం పట్ల స్పందించిన ఎమ్మెల్యే భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్‌ను కలవాలని సూచించారు. పట్టణ జిల్లా అధ్యక్షుల సభ్యుల సమక్షంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌ను కలిసి శాలువాలతో సత్కరించి, సంబంధిత సమస్యను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణ నాయి బ్రాహ్మణ కమిటీ వృత్తి పరిరక్షణ, సామాజిక న్యాయం ఐక్యత కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కోరుతూ నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు 19 వార్డ్ కౌన్సిలర్ కురిమిళ్ళ శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు పందిళ్ళ రమేష్ కమిటీ. సభ్యుల. సమక్షంలో విలేకరుల సమావేశంలో వివరించారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

108లో ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు

భీమదేవరపల్లి, మార్చి 5 (నినాదం):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సంగ రాజయ్య (60) అనే వ్యక్తి ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.ఈ ఘటనను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది పైలట్ దయాకర్, ఎమర్జెన్సీ టెక్నీషియన్ లింగమూర్తి అక్కడికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందిస్తూ బాధితుడిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

శ్రీ లక్ష్మి గణపతి కాశీ విశ్వనాథ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట

కార్యక్రమంలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చ్ 5 నినాదం)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి , జయబేరీ కాలనీ పరిధిలోని శ్రీ లక్ష్మి గణపతి కాశీ విశ్వనాథ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు సమర్పించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మహిళ అధ్యక్షురాలు చల్ల మాధవి, గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సంతోష్, కొలన్ జీవన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ

పదవ తరగతి పరీక్షలు జీవితానికి మైలురాయి

వంతడుపుల శ్యామ్ సుందర్

కోహెడ, మార్చి 05 (నినాదం) :

కోహెడ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్జీపీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వంతడుపుల శ్యామ్ సుందర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు. ఈ పరీక్షలు కేవలం మార్కుల కోసం మాత్రమే కాకుండా భవిష్యత్తు చదువులు మరియు జీవిత లక్ష్యాలకు పునాది వేస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని, విద్యార్థుల విజయమే తల్లిదండ్రులు, గురువులకు మరియు పాఠశాలకు గౌరవాన్ని తీసుకొస్తుందని పేర్కొన్నారు.పరీక్షలను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని, లక్ష్యంతో చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. రేపటి దేశ భవిష్యత్తును నిర్మించే బాధ్యత విద్యార్థులదేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గద్దం వెంకట్రామిరెడ్డి, అధ్యాపకులు సంతోష్, తిరుపతి రెడ్డి, సుజాత, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రశ్నే పురోగతికి సోపానం

గీతంలో జాతీయ సైన్స్ దినోత్సవంలో సీసీఎంబీ పూర్వ డైరెక్టర్ మోహన్ రావు వ్యాఖ్య

అమీన్ పూర్ (పటాన్చెరు) మర్చి 5 నినాదం

మండలం లోని ప్రశ్నించే స్ఫూర్తి, ఉత్సుకత శాస్త్రీయ పురోగతికి సోపానాలని బిట్స్ పిలాని–హైదరాబాదు బయోలాజికల్ సైన్సెస్ విభాగాధిపతి, సీనియర్ ప్రొఫెసర్ ఎమెరిటస్, హైదరాబాదులోని సెల్యులార్, మాలిక్యులర్ బయాలజీ కేంద్రం (సీసీఎంబీ) పూర్వ డైరెక్టర్ సీహెచ్. మోహన్ రావు అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గురువారం ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కీలకోపన్యాసం చేశారు. సర్ సి.వి. రామన్ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, భారతదేశం అపారమైన జ్ఞానం, ప్రతిభను కలిగి ఉన్నప్పటికీ, వాస్తవ ప్రపంచ సమస్యలకు జ్ఞానాన్ని అనుసంధానించడంలో విఫలమవుతున్నా మని ఆవేదన వెలిబుచ్చారు. పరిశీలన, విమర్శనాత్మక ఆలోచన, ఆవిష్కరణలను విద్యార్థులు పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. దేశం యొక్క శాస్త్రీయ వృద్ధికి అర్థవంతంగా దోహదపడటానికి పరిశోధన అవకాశాలు, ఫెలోషిప్ లు, డాక్టోరల్ అధ్యయనాలను చురుకుగా చేపట్టాలని డాక్టర్ మోహన్ రావు హితవు పలికారు. 'సైన్స్ లో భారతీయ మహిళలు – వికసిత్ భారత్ ను ఉత్ప్రేరకపరచడం' అనే స్ఫూర్తిదాయకమైన ఇతివృత్తంతో, దేశ శాస్త్రీయ పురోగతిని రూపొందించడంలో పరివర్తనాత్మక పాత్ర పోషించిన మార్గదర్శక భారతీయ మహిళా శాస్త్రవేత్తల విశేష కృషిని గౌరవించేందుకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. మొక్కల సైటోజెనెటిక్స్ లో తన మార్గదర్శక కృషికి పేరుగాంచిన ప్రముఖ వృక్షశాస్త్రజ్ఞురాలు ఎడవలేత్ కక్కట్ జానకి అమ్మాల్; 19వ శతాబ్దంలో, సామాజిక అడ్డంకులను ఛేదించి మనదేశపు భారతదేశపు మొట్టమొదటి మహిళా వైద్యురాలిగా నిలిచిన ఆనందిబాయి గోపాల్ రావ్ జోషి; సేంద్రీయ రసాయన శాస్త్రానికి చేసిన అద్భుతమైన కృషికి భారతీయ విశ్వవిద్యాలయం నుంచి సైన్స్ డాక్టరేట్ పొందిన తొలి మహిళ అసిమా ఛటర్జీ; భారతదేశంలో వాతావరణం, వాతావరణ పరిశోధనలను గణనీయంగా అభివృద్ధి చేసిన అన్నా మణి వంటి విశిష్ట మహిళా శాస్త్రవేత్తలకు ఈ వేడుకలలో నివాళులర్పించారు. తొలుత, ప్రొఫెసర్ మోహన్ రావు గీతంలోని ప్రతిష్ఠాత్మక మూర్తి ల్యాబ్ (అనువాద చొరవలపై బహుళ విభాగ పరిశోధనా విభాగం)ను సందర్శించారు. సహకార పరిశోధన ద్వారా ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ సవాళ్లను పరిష్కరించే క్రాస్–డిసిప్లినరీ థింక్ ట్యాంక్ గా పనిచేయడం దీని లక్ష్యం. ఈ సందర్శనలో భాగంగా, డాక్టర్ మోహన్ రావు బయోటెక్నాలజీ, ఫుడ్ ఇంజనీరింగ్ లాబొరేటరీని కూడా ప్రారంభించారు. ఆ తరువాత లైఫ్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఫార్మసీ విభాగాల అధ్యాపకులతో ముఖాముఖి చర్చించారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం విశిష్ట ఆచార్యులు డాక్టర్ ఎస్. చంద్రశేఖర్, డాక్టర్ బి.వి.ఆర్.టాటా, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

శుక్రవారం । తెలంగాణ
6 మార్చి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

కాంగ్రెస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఖానాపురం పిహెచ్‌సీలో వైద్య శిబిరం ఏర్పాటు

నర్సంపేట,మార్చి5 (నినాదం): ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు శుక్రవారం నర్సంపేట మెడికల్ కాలేజీ స్పెషలిస్ట్ వైద్యులచే మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ జ్యోతి డాక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక వైద్యులు జనరల్ మెడిసిన్ , ఆర్తోపెడిక్., చిన్నపిల్లల వైద్యులు, స్త్రీల వైద్య నిపుణులు ,కంటి వైద్యులు ,డెంటల్ వైద్యుల, బృందం చే మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నందున మండల ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న మెగా వైద్య శిబిరం గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి క్యాంపు ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలు స్పెషలిస్ట్ వైద్యుల సేవలు పొందాలని కోరారు. క్యాంపును విజయవంతం చేయాలన్నారు. బుధరావుపేట పరిధిలోని జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు సందర్శించారు. జ్యోతిబాపూలే స్కూల్లో ఆర్ బిఎస్‌కే విద్యార్థులకుస్పెషల్ వైద్యుల బృందం చే వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు మరియు ఆరోగ్య విద్య బోధించడం మరియు అవసరమైన వారిని రెఫెరల్ సర్వీస్ కోసం పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కళాశాల ప్రిన్సిపాల్ అనితకమ్యూనిటీ ఆఫీసర్రాజయ్య ,హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి ,దేవికఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి , నర్సింగ్ ఆఫీసర్ చిన్ని ,సబిత, హెల్త్ అసిస్టెంట్ లు భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మూడు చెక్కలపల్లికి

బస్సు సౌకర్యం కల్పించాలి

నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం

నల్లబెల్లి, మార్చి 5 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామానికి తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు గురువారం నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి ఇప్పటివరకు సరైన బస్సు సౌకర్యం లేకపోవ డంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కవిత దేవు నాయక్ మాట్లాడుతూ, మూడు చెక్కలపల్లి గ్రామం నుంచి నర్సంపేట, నల్లబెల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు, రైతులు ప్రతిరోజూ రవాణా సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అత్యవసర పనుల కోసం కూడా గ్రామ ప్రజలు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూడు చెక్కలపల్లి గ్రామానికి నర్సంపేట నుంచి బస్సు సర్వీసును వెంటనే ప్రారంభించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. సమస్యను సానుకూలంగా పరిశీలించి త్వరలోనే చర్యలు తీసుకుంటామని డిపో అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్లావత్ స్వరూప, నెహ్రూజీ నాయకులు, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బానోతు శ్రావణ్ కుమార్, గ్రామ యువకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల చెరువు చేపల సొసైటీని

స్థానిక గిరిజనులకు కేటాయించాలి

అశ్వాపురం, మార్చి 5 (నినాదం): అశ్వాపురం మండలంలోని ప్రసిద్ధ తుమ్మల చెరువు చేపల సొసైటీని స్థానిక గిరిజనులకు కేటాయించాలని ఉమ్మడి తుమ్మలచెరువు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వంకా సత్యనారా యణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ సొసైటీ గిరిజనుల పేరుపై ఉన్నప్పటికీ లాభాలు మాత్రం బినామీ కాంట్రాక్టర్లకు చేరుతున్నా యని విమర్శించారు. తుమ్మల చెరువు మెజారిటీ ప్రాంతం ఏజెన్సీ పరిధిలో ఉన్నప్పటికీ అక్కడి గిరిజనులకు ఎలాంటి ఉపాధి అవకాశాలు లభించడం లేదని అన్నారు. దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన సొసైటీలో ప్రస్తుతం చాలా మంది సభ్యులు లేరని, కొందరు రాష్ట్ర విభజన తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారని తెలిపారు. ప్రస్తుతం చెరువును కాంట్రాక్టర్లకు అప్పగించి వారు చేపల వ్యాపారం నిర్వహిస్తున్నారని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాపారులు గిరిజనులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు చేపల పెంపకానికి సొసైటీలకు సహకారం అందిస్తున్నప్పటికీ ఇక్కడ మాత్రం బినామీ గుత్తేదారుల ద్వారా నిర్వహణ జరుగుతోందని పేర్కొన్నారు. స్థానిక గిరిజన యువకులకు శిక్షణ ఇచ్చి తుమ్మల చెరువులో చేపల పెంపకాన్ని వారికి అప్పగిస్తే ఉపాధి అవకాశాలు పెరిగి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని అన్నారు. ఇప్పటికైనా మత్స్యశాఖ అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి బినామీ సంస్కృతిని నిలిపివేసి తుమ్మల చెరువు చేపల సొసైటీని స్థానిక ఆదివాసీ గ్రామాలకు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

కల్వకుర్తి, మార్చి 05 (నినాదం):పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు మతసామరస్యంతో పాటు హిందూ ముస్లింల ఐక్యతను సూచిస్తాయని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ లు పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీకళాశాల సమీపంలో రియల్ ఎస్టేట్ యజమాని ఫరూక్ అహ్మద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందు కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బృంగిరత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ లు ముఖ్యఅతిథులుగా హాజరై ముస్లీం సోదరుల ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ముస్లీం సోదరులు పవిత్ర రంజాన్ మాసాన్ని సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.నెలరోజులపాటు కఠిన నియమాలతో ముస్లీం అల్లాను ప్రతినిత్యం ప్రార్థించే ముస్లీం సోదరుల భక్తి విశేషమని పేర్కొన్నారు.అల్లా దయతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లతో వివిధ వార్డుల కౌన్సిలర్లకు ఫరూక్ అహ్మద్ శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ ఏజాస్,మక్బూల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మసూద్,మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఖలీల్,మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, బాలునాయక్, నాయకులు చంద్రకాంత్ రెడ్డి,ఇంతియాజ్ ఖాన్, జహీర్,ముక్తాధర్, అఖిల్, మాజీద్,గౌస్,పడకంటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దూలుగొండ ముసలమ్మ-పగిడిద్దరాజుల జాతర

గుండాల, మార్చి 5 (నినాదం): మండల కేంద్రం లోని యాపలగడ్డ గ్రామంలో అరెం వంశీయుల ఇలవేల్పు పగిడిద్దరాజు జాతర బుధవారం ఘనం గా ప్రారంభమైంది. సమ్మక్క భర్త అయినటువంటి పగిడిద్దరాజు జాతర నాలుగు రోజులపాటు అరెం వంశీయులు యాపలగడ్డ గ్రామంలో నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తుంది. మొదటిరోజు బుధవారం పూజారులు వడ్డెలు గర్భగుడిలోని పగిడిద్ద రాజు పురాతన కాలం నాటి ఆభరణాలు, ఈటలు, బల్లెం, పడగలు జెండాలకు శివసత్తుల ప్రత్యేక పూజలు నిర్వహించి పగిడిద్దరాజును గుట్ట నుండి తీసుకువచ్చి సమ్మక్క పగిడిద్దరాజుల ఎది రిల్లు, గుడి మెలుగుట కార్యక్రమం నిర్వహించా రు. రెండవ రోజు గురువారం రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివాసి సాంప్రదాయాల నడుమ డోలిమోతలతో ఆదివాసి సాంప్రదాయ నృత్యాలతో వనం నుండి పగిడిద్దరాజును గంగ స్నానం నిర్వహించి, గద్దెల దగ్గరకు తీసుకువచ్చి ప్రతిష్టించారు. మూడవరోజు శుక్రవారం భక్తులు అత్యంత భక్తి

శ్రద్ధలతో తమ మొక్కులను దేవతలకు సమర్పించుకుంటారు. నాలుగవ రోజు శనివారం దేవతలు వనప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుంది.

దూలుగొండ ముసలమ్మ తల్లి జాతర...

మండలంలోని రోళ్లగడ్డ గ్రామంలో ఈసం వంశీ యుల ఇలవేల్పు దూలుగొండ తల్లి జాతర బుధ వారం ఘనంగా ప్రారంభమైంది. దూలుగొండ తల్లి జాతర మూడు రోజులపాటు ఈసం వంశీయులు రోళ్లగడ్డ గ్రామంలో నిర్వహిస్తారు. మొదటిరోజు బుధవారం పూజారులు వడ్డెలు గర్భగుడిలోని దూలుగొండ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి మెలుగుట కార్యక్రమం నిర్వహించారు. 2వ రోజు గురువారం రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివాసి సాంప్రదాయాల నడుమ డోలిమోతలతో ఆదివాసి సాంప్రదాయ నృత్యాలతో దూలు గొండ తల్లిని సమీపంలోని ఊరు గుట్ట నుండి తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టించారు. 3రోజు శుక్రవారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో తమమొక్కులను దేవతలకు సమర్పించుకుంటారు. అదే రోజు సాయంత్రం దేవత వనప్రవేశం చేయడంతో జాతర ముగు స్తుంది. 3రోజులపాటు జరిగే జాతరలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొంటారు.

రంగాపురం కాంగ్రెస్ గ్రామ

పార్టీ అధ్యక్షుడిగా జగ్గయ్యయాదవ్

నర్సంపేట మార్చి 5 (నినాదం):ఖానాపురం మండలం రంగాపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులుగా గాడుదుల జగ్గయ్యయాదవ్ ను ఎన్నుకున్నారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు , నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రంగాపురం గ్రామంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. రంగాపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులుగా గాడుదుల జగ్గయ్యయాదవ్ ,ఉపాధ్యక్షులు బండి శ్రీను, కార్యదర్శి బసవ శ్యామ్,సహాయ కార్యదర్శి భూక్య సంతోష్ ,కోశాధికారి భూక్య ఫుల్ సింగ్, గౌరవ అధ్యక్షులు పిండి కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోతు వెంకన్న, సలహాదారులుగా కందుల ఉపేందర్, భూక్య భద్ర, కత్తిబాబు, లింగాల యాకయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఎర్రబెల్లి బలరాం, భూక్య నరసింహ, నాయకులు గూగులోతు నరేష్, మాచర్ల శ్రీను,తల్లా కొమ్మలు స్టాలిన్,జోసఫ్,కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు,

దళిత ఉద్యోగిపై అగ్రవర్ణాల దురహంకార దాడి..!

దాడిపై నిరసిస్తూ బీసి,ఎస్సి,ఎస్టీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు!

ఆర్మూర్,మార్చి5 (నినాదం): నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం లోని దర్పల్లిమండలం హొన్నజీపేట్ గ్రామంలో దళితుడైనా ఓ ప్రభుత్వ ఉద్యోగిపై అగ్రకులస్తుడైన జీవన్ రెడ్డి,వారి కులస్తులు చేసిన దాడిని నిరసిస్తూ, గురువారం రాష్ట్ర బీసి,ఎస్సి, ఎస్టీ జేఏసీ తరపున దర్పల్లి సి.ఐ. భిక్షపతి,ఎస్ఐ సామ శ్రీనివాస్‌లకు వినతి పత్రము అందజేశారు. వివరాల్లోకి వెళ్ళితే ఈ నెల 2న బాధితుడు పాఠశాల ఉధ్యా యుడైనా గద్దల నరేందర్ తనవిధులు ముగించుకొని ఇంటికి వస్తుండగా, మార్గ మధ్యలో హొన్నజీపేట గ్రామస్తుడైనా జీవన్ రెడ్డికి అనుకోకుండా ప్రమాదవషత్తు చిన్నపాటి ప్రమాదం జరిగిందని, ఆ నేపధ్యంలో జీవన్ రెడ్డి

కుటుంబ సభ్యులు తీవ్రంగా కొట్టి పరుశపదజాలంతో దూషించి ఇష్టం వచ్చినట్లు చితకబాదారని, బాధితుడు అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికి, పోలీసులు నాలుగు రోజులు గడుస్తున్నా స్పందించడం లేదని,రాష్ట్ర నాయకుల దృష్టికి బాధితుడు తీసుక వెళ్ళడంతో,పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గురువారం రోజున పోలీసు అధికారులకు మెమోరాండం అందించడం జరిగిందని అన్నారు. బాధితునిపై చెయ్యి చేసుకున్న వ్యక్తులపై అట్రాసిటీ, కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. చిన్నపాటి ప్రమాదమనే సాకుతో అగ్రకులస్తులకు కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తే,జిల్లా వ్యాప్తంగా ఆందోళన తీవ్రంగా చేపడ్తామన్నారు.. ఈ కార్యక్రమంలో బాగంగా బీసి,ఎస్సి, ఎస్టీ,జేఏసి రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,జిల్లా జేఏసి ఇంచార్జ్ మహిపాల్,జిల్లా జేఏసి నాయకులు బాలయ్య, ముదిరాజ్ సుభాష్,మురళి, ఉమేష్, ధర్పల్లి మండల అధ్యక్షులు మహిపాల్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

సీకేఎం కళాశాలలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు

వరంగల్ మార్చి5 (నినాదం): సీకేఎం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో పదవ బెటాలియన్ ఎన్ సీసీ వరంగల్ ఆధ్వర్యంలో షీటీం ఎస్ఐ శ్వేత, ట్రాఫిక్ సీఐ సుజాత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి మాట్లాడుతూ షీ టీం అనేది మహిళల భద్రత కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక పోలీస్ బృందం అని తెలిపారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, ఈవిటీజింగ్, స్టాకింగ్ వంటి సమస్యలను తగ్గించ డానికి పనిచేస్తుందని ఈ విధమైనటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా కళాశాలలు, పాఠశాలలు మరియు ప్రజలలో మహిళల భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా మహిళలగౌరవం పెరిగి వేధింపులను నిరోధించడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్‌సిఐ సుజాత మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు ఎదుర్కొనే సమస్యలను పోలీసులకు తెలియజేయడానికి ప్రోత్సహించడం వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసులకు ఎలా తెలియజేయాలి అని పోలీస్ హెల్ప్ లైన్.. 100 , షీ టీం నెంబర్ 1930 లేదా తెలంగాణ పోలీస్ సోషల్ మీడియా ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఇదే సందర్భంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను అందరూ విధిగా పాటించాలని, మైనర్లు వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరమని, హెల్మెట్ కచ్చితంగా పెట్టుకోవాలని, ఒకే బండిపై ముగ్గురు వెళ్లకూడదని, మద్యం సేవించి వాహనాన్ని నడప కూడదని ముఖ్యంగా మేమున్నది ప్రజల కోసమేనని ప్రజల భద్రత కొరకేనని వివరించారు. ప్రతి ఒక్కటి ప్రతిరోజు అందరూ విధిగా పాటించాలని ముఖ్యంగా యువత రోడు ప్రమాదాల గురై మరణించినటువంటి వార్తలు ఎన్నో ఉదాహ రణలు ఉన్నాయని అలా తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చవద్దన్నారు. ఎస్ ఐస్వాతి ,హెడ్

కానిస్టేబుల్ నారాయణ మాట్లాడుతూ షీ టీం అవగాహన కార్యక్రమాలు సమాజంలో మహిళలకు భద్రత కల్పించడానికి చాలా ఉపయో గపడుతున్నాయి.విద్యార్థులు కూడా ఇందులో భాగస్వాములు అయితే సమాజం మరింత సురక్షితంగా మారుతోందని ఆడపిల్లలు ముఖ్యంగా వారి వాట్సప్ డీపీలో వారి యొక్క ఫోటోలు స్టేటస్లో వారి నిత్య సమాచారాన్ని వేరొకరికి తెలియజేసేటట్టు పెట్టుకోవద్దని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వరప్రసాద్, విజయ్ పాల్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ సతీష్, లైబ్రేరియన్ అనిల్, ఆయేషా, కానిస్టేబుల్ పూర్ణ, సూపరిండెంట్ శ్రీనివాస్, పాషా, జ్ఞానేశ్వర్, స్రవంతి, హరిబాబు, వెంకట్, సుమన్, చంద్రమోహన్ తదితర టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ సీసీ ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

దళితులకు ఇచ్చిన హామీలను

వెంటనే నెరవేర్చాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

నూక పొంగ కాశయ్య మాదిగ

మిర్యాలగూడ మార్చి 5(నినాదం): దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశయ్య మాదిగ, నల్గొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కరపత్రం విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైనందున ఈనెల 30వ తారీఖున హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే విరహార దీక్షను మరియు ఈ నెల 9న కలెక్టరేట్లలో జరిగే నిరసన కార్యక్రమంను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూక పంగు కాశయ్య మాదిగ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ చీమలపాటి వెంకటయ్య మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు అందుగుల లక్ష్మణ్ సుబ్బారెడ్డి గూడెం సర్పంచ్ కందుల చిన్న సైదులు జిల్లా నాయకులు నూకపంగ శ్రీనివాస్ కొండేటి మధు కొండేటి నరేష్ కొండేటి శేఖరు నూక పంగ కృష్ణయ్య పాతకోటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై

సమన్వయ సమావేశం

అశ్వాపురం, మార్చి 5 (నినాదం): అశ్వాపురం మండల రైతు వేదికలో గురువారం మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్ అధ్యక్షతన లిప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణపై మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మార్చి 6నుంచిజూన్ 12 వరకు 99 రోజుల పాటు 10 ప్రధాన అంశాల ఆధారంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మార్చి 6 నుంచి 15 వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్య కార్యక్రమాలు, ఏప్రిల్ 13నుంచి 18 వరకు సురక్షితంగా చేరుకోవడం, ఏప్రిల్ 20నుంచి 25 వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ ,ఇతర వర్గాల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. అలాగే ఏప్రిల్ 27నుంచి మే 2వరకు పిల్లల భద్రత, రక్షణ మాదక ద్రవ్యాల నివారణ, మే 4 నుంచి 9 వరకు వ్యవసాయం, మే 11 నుంచి 16 వరకు విద్య, మే 18 నుంచి 23 వరకు యువత మరియు క్రీడలు, మే 25 నుంచి 30 వరకు మహిళా సంక్షేమం, జూన్ 1 నుంచి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి ముత్యాలరావు, తహసీల్దార్ మణిధర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో యూడీసీ పద్మావతి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహా విజ్ఞాపన సభను

విజయవంతం చేయాలి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని మార్చి 7 న ఇందిరపార్క్ వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహా విజ్ఞాపన సభను విజయవంతం చేయాలనిఉపాధ్యాయుడు భూక్య రవినాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత 20 సంవత్సరాలుగా న్యాయమైన పాత పెన్షన్ కొరకు పోరాటం చేస్తున్నప్పటికి ప్రభుత్వంలో చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మెమోనెంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ ఇవ్వవచ్చని చెప్పినప్పటికి ఇవ్వడంలేదన్నారు. ఇటీవల హైకోర్టు సైతం పాత పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున అన్నీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను ఒప్పించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోవచ్చి పాత పెన్షన్ సాధించడానికి హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహావిజ్ఞాపన సభను కాటారం డివిజన్ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదయ్య, తిపిరి రాజయ్య, భూక్య మల్సుర్, ప్రభాకర్, కుత్తడి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్.

జమ్మికుంట, మార్చి 5 (నినాదం): గ్రామపంచాయతీ యూనియన్ హుజురాబాద్ మండల కమిటీ సమావేశం, ఆకునూరి సుధాకర్ అధ్యక్షతన స్థానిక హుజురాబాద్ హమాలీ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదని, ఎన్నికలకు ముందు తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు నేరుగా కార్మికుల అకౌంట్లో వేస్తామని చెప్పి చెప్పిన మాటలు నేటికీ అమలు కాలేదని రెండు సంవత్సరాల కాలం పూర్తయినప్పటికీ, పంచాయతీ కార్మికులకు గతంలో ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి నేరుగా వేతనాలు చెల్లించిందని, ఇప్పుడు కార్మికుల వేతనాలు

గ్రామపంచాయతీ పాలకవర్గాలే చెల్లించాలని రెండో తారీఖు నాడు పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫీస్ నుండి సర్కిలర్ జారీ చేయడం ఇది దుర్మార్గమైన చర్యని అన్నారు. గ్రామ పంచాయతీలో ఉండేది అరకురానిధులే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి పంచాయతీలకు నిధులు సక్రమంగా కేటాయించపోగా కేంద్రం ఇచ్చే నిధులనుండే, పంచాయతీలలో అభివృద్ధి పనులు వివిధ ఖర్చులు మరియు కార్మికుల వేతనాలు చెల్లించాలంటే పంచాయతీలకు బడ్జెట్ సరిపోదని, ఇప్పటికే అనేక పంచాయతీలలో గత సర్పంచులు కార్యదర్శులు వివిధ రకాల ఖర్చులకోసం నిధులు ఖర్చుపెట్టి ఉన్నారని అట్టి బకాయి నిధులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోగా 15 ఫైనాన్స్ నిధులను ఉండే చెల్లించాలని, అనడం కార్మికుల జీతాలు ఇవ్వకపోవడం బాధ్యతరాహిత్యం అన్నారు.దీనిపై దశలవారీగా కార్మికులను ఐక్యం చేసి ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు.ఇప్పటికే ఒక్కొక్క గ్రామపంచాయతీలో మూడు నెలల బకాయి జీతాలు ఉన్నాయని, ఆన్లైన్లో పేర్లు నమోదు లేని కార్మికులకు ఎనిమిది నెలలు 12 నెలలు కూడా వేతనాలు పెండింగ్ ఉన్నాయని ఇలాంటి సందర్భంలో స్థానిక పాలకుల వేతనాలు చెల్లించాలని నిర్ణయం సరైంది కాదని కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నిర్ణయం అని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బిక్షపతి, కమిటీ సభ్యులు, మాదుగుల ఉమా, ఎల్లయ్య, మంద లక్ష్మి, ఇమ్మడి రాజు, ఎడ్ల శ్రవణ్, అరవిందు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం

దాతృత్వానికి నిదర్శనం

వృద్ధాశ్రమానికి బియ్యం, పండ్లు అందజేత

అశ్వాపురం, మార్చి 5 (నినాదం): రంజాన్ మాసం సందర్భంగా పినపాక మండల ముస్లిం కమ్యూనిటీ గ్రూప్ సభ్యులు గురువారం ఆరిఫా అండ్ రోషిని రీమ వృద్ధాశ్రమాన్ని సందర్శించి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు 150 కిలోల బియ్యం మరియు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షేక్ జహంగీర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రతి ముస్లింకు పవిత్రమైన నెల అని, ఈ సమయంలో ఉపవాస దీక్షలు, నమాజ్ ఆచరిస్తూ దానధర్మాలు చేయడం ముఖ్యమని తెలిపారు. పేదలు, నిరాదరణకు గురైన వారికి జకాత్ రూపంలో సహాయం చేయడం ముస్లింల ధర్మమని పేర్కొన్నారు.వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులను పరామర్శించి నిత్యావసర వస్తువులు అందించడం సంతోషంగా ఉందని ముస్లిం కమ్యూనిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ జహంగీర్, ఎం.డి. షంషుద్దీన్, ఎస్.డి. హుస్సేన్, మహమ్మద్ యాకూబ్ పాషా, ఎం.డి. దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మ సహనం, సేవాభావం అందరికీ ఆదర్శం

సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు..!

పాలేరు మార్చి5(నినాదం): కనకబండి సీతమ్మ సహనం, సేవాభావం నేటి ప్రజలకు ఆదర్శం అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. నేలకొండపల్లి మండలంలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన కనకబండి సీతమ్మ సంస్మరణ సభ సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు,గ్రామశాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు అధ్యక్షతన గురు వారం నిర్వహించారు.వారు మాట్లాడారు. రామాయణం లో సీతమ్మ కు ఎంతో ఓపిక మనం చదువుకున్నాం కానీ ఈ కనకబండి సీతమ్మ ను 35 సంవత్సరాలగా మేము చూశాం అని పేర్కొన్నారు.సితయ్య జిల్లా నాయకుడుగా సర్పంచ్‌గా ప్రజలలో నిలవడానికి కారణం సీతమ్మ అని తెలియజేశారు. గ్రామంలో సిపిఐ నీ మేజర్ పార్టీగా నీలపటంలో సీతమ్మ సలహా, సూచనలు ప్రాముఖ్యమై నవన్నీ తెలియజేశారు.సీతమ్మ సేవలను గుర్తు చేసుకుం టూ, ఆమె ఆశయాలను నెరవేర్చా లని పిలుపునిచ్చారు. సీతమ్మ జీవితం నేటి తరానికి ప్రేరణ అని, ఆమె సేవలు ఎప్పటికీ మర్చిపోలేని తెలిపారు. సీతమ్మ కుటుంబ సభ్యు లకు సిపిఐ పార్టీ తరుపున సంతాపం తెలియజేస్తూ, ఆమె ఆశయాలను నెరవేర్చడానికి పార్టీ సదా సిద్ధంగా ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, సిద్దినేని కర్ణ కుమార్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు పొలంపల్లి నాగేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, పొల్తియ శ్రీనివాసరావు, సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్ గ్రామ శాఖ సభ్యులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శుక్రవారం । తెలంగాణ
6 మార్చి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

క్రమశిక్షణతో కూడిన చదివే ఉన్నత స్థాయికి ఎదిగేందుకు తోడ్పడుతుంది

ఎం.వి.రామన్ పాఠశాలల్లో అవగాహన సదస్సు

అమరచింత, మార్చి 5, (నినాదం): స్థానిక ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి. రామన్ ఉన్నత పాఠశాల (సీబీఎస్ఈ)లో గురువారం ప్రిన్సిపల్ హన్నీ శ్రీధర్ అధ్యక్షతన కెరీర్ మార్గదర్శక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఎం. శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి, పదవ తరగతి అనంతరం అభ్యసించే ఉన్నత విద్యలో రాణించి జీవితంలో స్థిరపడాలంటే సమయపాలన, క్రమశిక్షణ, విలువలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్యాబోధ చేసిన గురువు లను ఎప్పటికీ మరవకూడదని తెలిపారు. విద్యార్థులు గురువుల మార్గద ర్శకత్వంలో ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత ఉద్యోగాలను సాధించి సమాజానికి, దేశానికి సేవ చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధనిక్ భారత్ విద్యా సంస్థల గణిత శాస్త్ర అధ్యాప కుడు రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి అనంతరం ఇంటర్మీడియట్, ఆ తరువాత ఇంజనీరింగ్, వైద్య విద్యలో ఉన్న అవకాశాలు, భవిష్యత్తు దిశగా విద్యార్థులు చేయవలసిన కృషి గురించి వివరించారు. అలాగే భౌతిక శాస్త్ర అధ్యాపకుడు శివశంకర్ మాట్లాడుతూ ఉన్నత విద్యాపకాశాలు, వాటి ప్రయోజనాలను విద్యార్థులకు సవివరంగా వివరించారు.

కాంగ్రెస్ పార్టీతోనే సొంత ఇంటి కల సాధ్యం

రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి.

చెవెళ్ల మార్చి 05 (నినాదం): పేదల సొంత ఇంటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర పోలీసులు బోర్డు నెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు.గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు దేవుని ఏర్రవల్లి లో హరిజన్ జంగయ్య ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబెర్ చింపుల సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు ఉపాధ్యక్షుడు హరిజన్ శివ్వయ్య,ఏదిరే చెంద్రయ్య, బక్కయ్య, పత్తి కిష్టయ్య, జావీద్, ఏదిరే యాదయ్య, కరికే మల్లేశం, చింపుల మల్లారెడ్డి, సాకలి మల్లేష్ పాల్గొన్నారు.

కొండగట్టులో భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

మల్యాల ,మార్చి 5 (నినాదం); జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో గురువారం ఇన్చార్జి ఆలయ ఈవో ఎల్ రమాదేవి భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలు మెండుగా ఉండటం వల్ల వేసవి కాలంలో భక్తుల సౌకర్యార్థం మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని దేవస్థానం నుంచి కొంత దాతల సహకారంతో స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఆలయంలో మజ్జిగ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈవో ఆలయ ప్రధాన పరిసరాలు కార్యాలయంతో పాటు పారిశుధ్రత, విఐపి పార్కింగ్, టికెట్ కౌంటర్లు, ముఖ్య బుకింగ్ కేంద్రాలు, తదితర ప్రదేశాలు పరిశీలిం చారు. ఆలయ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహించిన పరిచారిక పోస్టుల పరీక్షలో ఉత్తీర్ణులైన ముగ్గురు అభ్యర్థులు హరికృష్ణ ప్రసాద్, అరుణ్ కుమార్, గోపి, లకు ఈ సందర్భంగా నియామక పత్రాలు అందజేశారు. ఏఈఓ హరిహర నాథ్, పర్యవేక్షకులు చంద్రశేఖరు, ఆలయ సిబ్బంది, అర్చకులు ,వేద పండితులు పాల్గొన్నారు.

1962 సంచార పశు వైద్య సేవల పరిశీలన

చేవెళ్ల,మార్చి 5(నినాదం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జీవీకే ఈఎమ్ఆర్ఐ ద్వారా అమలు చేస్తున్న 1962 సంచార పశు వైద్యశాల టోల్ ఫ్రీ సేవలు మూగజీవా లకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నా యని జిల్లా మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తెలిపారు. జిల్లాలోని చేవెళ్లలో పనిచేస్తున్న 1962 సంచార పశు వైద్యశాల వాహన సేవలను రాష్ట్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. భగీష్ మిశ్రా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అంబులెన్సులోని పనిముట్లు, మందులు, రికార్డులను తనిఖీ చేశారు. ప్రజల నుంచి సమాచారం అందిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని మూగజీవాలకు తగిన చికిత్స అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సేవలను సమర్థంగా నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వ

సహకారం ఎంతో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్లలో సేవలందిస్తున్న 1962 సంచార పశు వైద్యశాల సిబ్బంది పారావెట్ రాజు, పైలట్ నర్సింలు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్, రంగారెడ్డి జిల్లా మేనేజర్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు

రమణ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జేఎస్ఆర్

భీమదేవరపల్లి మార్చి 5 (నినాదం):హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి గ్రామానికి చెందిన సీనియర్ రిపోర్టర్ ఎర్రబెల్లి వెంకట రమణ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జే ఎస్ ఆర్ పరామర్శించారు. వారు అనారో గ్యంతో మృతి చెందడం చాలా బాధాకరం అని,రమణ రెడ్డి మృతి ప్రతిక రంగానికి తీరని లోటని వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు.వీరి వెంట బీజేపీ నాయకులు గొల్లపల్లి వీరాచారి, నరసింహ రెడ్డి,నరేందర్ రెడ్డి,శివ,ఆంజనేయులు, రజనీకాంత్, కోల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ముస్తఫాపూర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎస్.వై. థామస్

భీమదేవరపల్లి, మార్చి 5 (నినాదం): హనుమ కొండ జిల్లా భీమదేవ రపల్లి మండ లంలోని ముస్తఫాపూర్‌లో గురు వారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువ జన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వై. థామస్ ముఖ్య

అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యత ఇచ్చి, ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామని చెప్పారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొక్కుల ప్రవంతి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు రెంటాల రమా, మల్లయ్యలు మాట్లాడుతూ తమకు ఇందిరమ్మ ఇల్లు మం జూరు చేసి, నిర్మాణానికి సహకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్, ముస్తఫాపూర్ గ్రామ ఉపసర్పంచ్ మరియు ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు తాళ్ల అరవింద్ గౌడ్, మేఘన వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు సుహాసిని, మహిళ కాంగ్రెస్ నాయకురాలు స్నేహలత, మండల పంచాయతీ అధికారి నాగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదోడి సొంతింటి కల సహకారం

నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో, భీమ్ భరత్

చేవెళ్ల మార్చి 5 (నినాదం): పేదవాడి సొంతింటి కలను కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని చేవెళ్ల నియోజక వర్గం ఇంచార్జ్ ఫామిలీ భీమ్ భరత్ అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం,శంకర్ పల్లి మండల పరిధిలో చందిప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను, చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్రు, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్

ప్రభుత్వానికి దక్కిందన్నారు.కార్యక్రమంలో శంకర్ పల్లి మండలం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, బద్దం కృష్ణ రెడ్డి

సేవాలాల్ అధ్యక్షులు నసీరోద్దీన్ మాజీ ఎంపిటిసి అజాజ్ , కౌన్సిలర్ సమీ, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి , శశికిరణ్ తౌఫీక్ , శివ అంతప్పగూడ పెంటయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు సంజయ్ సీనియర్ నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

గద్దల వచ్చి సొమ్ము చేసుకుంటున్నారు

దాసోజు శ్రవణ్ కుమార్

రాజేంద్రనగర్, మార్చి 5 (నినాదం):గద్దల వచ్చి కొండలను పగలగొట్టి సొమ్ము చేసుకున్న కాంగ్రెస్ నాయకులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ అధికారులను హెచ్చరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా క్రషర్లు తవ్వి లాభాలను గడుస్తున్న వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పరిధిలోని కొత్వాల్ గూడ లో జరుగుతున్న అక్రమ క్రషర్లు ఆర్ఎంసిల ఏర్పాటుపై బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆదేశాల మేరకు.. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి తదితరులు గురువారం కొత్వాల్ గూడలోని క్రషర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారి దగ్గర ఉన్న అనుమతులను గురించి ఆరా తీశారు. అనంతరం వాటికి ఎలాంటి అనుమతులు లేవని గుర్తించారు. అనంతరం దాసోజు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కొత్వాల్ గూడ లోని పలుసర్వే నెంబర్లలో బండరాలను అనుమతులు లేకున్నా రాళ్లను తోవేస్తున్నారన్నారు. కే జి ఎఫ్ సినిమా తరహా మైనింగ్ వ్యాపారం చేసి లాభాలు

కొండలను పిండి చేస్తున్న పట్టించుకోని అధికారులు. మైనింగ్ విభాగం చర్యలు తీసుకోవాలి... ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. త్రిబుల్ వన్ జీవోలు అనుమతులు ఎక్కడివి.. కార్తీక్ రెడ్డి.

గడిస్తున్నారు. రాష్ట్రంలో ఎలాంటి క్రషర్లు ఆర్ఎంసీలు నడపాలన్న మైనింగ్ విభాగం నుంచి అనుమతులు పొందవలసి ఉంటుందన్నారు. కానీ ఎక్కడ ఎలాంటి అనుమతులు లేకుండానే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రుల బలంతో క్రషర్లను ఏర్పాటు చేసుకుంటున్నారు అన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...కొత్వాల్ గూడకు కూతవెట్టి దూరంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉంది.. కాగా ఇక్కడ ఎలాంటి మైనింగ్ తోవాకాలకు అనుమతులు ఇవ్వకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ మంత్రుల బలంతో అనుమతులు తీసుకొని క్రషర్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ రాఘవ కన్స్ట్రక్షన్ పేరిట అనేక అక్రమాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్పడుతున్నారని

వారి అవసరానికి ఎంతటికైనా దిగజారుతున్నారని పేర్కొన్నారు ఖమ్మం జిల్లాలో ఇటీవల పేద ప్రజలపై బుల్డోజర్లను పంపించి వారిని రోడ్డుకు ఈడ్చార న్నారు.నేడు రాష్ట్రంలో వారి అవసరాలకు అనుగు ణంగా వారు నియమ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని పేర్కొన్నారు. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... జీవో త్రిబుల్ వన్ లో ఎలాంటి ఇల్ల నిర్మాణాలకు అనుమతాలు లేకున్నాప్పటికీ క్రషర్లకు ఆర్ఎంసిలకు అనుమతులు ఎలా ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. శంషాబాద్ పరిసర ప్రాంతాలను ఎవరైనా ఇండ్ల నిర్మాణాలతోపాటు ఇతర ఎలాంటి నిర్మాణాలను చేపట్టాలన్న అధికారులు సవాలక్ష అంశాలను పేట్టి వారిని తిరిగి పంపించేస్తున్నారు. అలాంటిది శంషాబాద్ పరిసర ప్రాంతాలలో ఏ విధంగా క్రషర్లకు అనుమతులు ఇస్తారని అధికారులను నిలదీశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకొని క్రషర్లను మూసివేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో మళ్లీ వస్తామని ఇక్కడ ఎలాంటి మైనింగ్ తవ్వకాలు జరపవద్దని ఆయన అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మైసయ్య కొడుకుకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.

విశ్రాంత పోలీసు అధికారుల సంఘం డిమాండ్

ఖమ్మం, మార్చి 5(నినాదం): రిటైర్మెంట్ బకాయిలు సకాలంలో అందక ఆర్థిక ఇబ్బందులకు తోడు అనారోగ్యంతో బాధపడుతూ రెండు వారాల క్రితం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొం దుతూ మరణించిన ఖమ్మంనగరానికి చెందిన విశ్రాంత ఏఆర్ఎస్ఐ కుక్కల మైసయ్య భార్య భాగ్యమ్మ బుధవారం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించగా బుధవారంరాత్రి ఆమెను ఖమ్మం నగరానికి తీసు కువచ్చినారు. విషయం తెలుసుకొని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి,రుద్ర వెంకట నారాయణలు,కార్యనిర్వాహక సభ్యులు గురువా రం ఉదయం మైసయ్య గృహానికి వెళ్లి అభాగ్యురా లైపోయిన భాగ్యమ్మ మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పిం చినారు.వారు మాట్లాడుతూ రిటైర్మెంట్ బకాయి లను మైసయ్య మరణానంతరం ప్రభుత్వం విడుదల

చేసిందని,సకాలంలో ఆ డబ్బు అందక, ఆర్థిక మరియు అనారోగ్య సమస్యలతో రెండు వారాల క్రితం దంపతులిద్దరినీ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించగా మైసయ్య మృతి చెంది నాడని,భార్యభాగ్యమ్మ ఆరోగ్యం విషమిం చడంతో భర్త మరణానికి ముందే అదేరోజు హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్కు తరలించగా చికిత్స పొందుతు న్నదని, ఇటీవల భర్త మరణ వార్త తెలిసినప్పటి నుండి మనోవేదనకు గురై బుధవారం చికిత్స పొందుతూ మరణించినదని, భార్యాభర్తల అకాల మరణంతో వారి ముగ్గురు కొడుకులు అనాధలైనా రని, దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారి పెద్ద కుమారుడు ప్రకాష్ (36) పరిస్థితి దుర్భ రంగా ఉందని నెలకు రూ.20 వేలు వైద్యానికి ఖర్చు అవుతుందని ఆ కుటుంబాన్ని ఆదుకోవా ల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆయనకు పరిహారంగా ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని లేదా అవివాహితుడైనందు ఏ పనీ చేయలేని అతనికి తన తండ్రి పెన్షన్ ఇప్పించాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలీసు అధికారులు బోదేపూడి రాజారావు, ప్రసాదరావు, దామోదర్ రావు, కిషోర్ బాబు, ప్రభాకర్ ఇంకా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్

నిర్మల్ ప్రతినిధి, మార్చి 5 (నినాదం): బస్టాండ్ లోడ్, అన్‌లోడ్ కార్మికులతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను ప్రభుత్వం మరియు యాజమా న్యాలు తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా సిపిఐ కార్యాల యంలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాన పనికి సమాన వేతనం – రూ. 26 వేల కనీస వేతనం ఈ సందర్భంగా భూక్యా రమేష్ మాట్లాడుతూ.. కిరాణా షాపులు, బట్టల దుకాణాలు, సిమెంట్ షాపులు, పెట్రోల్ బంకులు మరియు హమాలీలుగా పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరా రు.2026 సంవత్సరపు నిబంధనల ప్రకారం పెరిగిన ధరలకు అను గుణంగా ప్రతి కార్మికునికి నెలకు రూ. 26,000 కనీస వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులను కేవలం యం త్రాలుగా చూడకుండా మనుషు లుగా గౌరవించాలని, వారి ఆత్మగౌ రవానికి భంగం కలగకుండా యాజమాన్యాలు వ్యవహరించాలని హితవు పలికారు.

ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

వివిధ ప్రమాదకర పనుల్లో నిమగ్న మైన కార్మికులకు యాజమాన్యాలే పూర్తి స్థాయిలో ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని రమేష్ పేర్కొన్నారు. విధుల్లో ఉండగా ఏదైనా ప్రమాదం జరిగితే సదరు

కార్మికుని కుటుంబానికి భరోసా ఇచ్చేలా చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఓనర్లపై ఉందన్నారు. కార్మికుల న్యాయబద్ధమైన హక్కుల కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.నూతన కార్యవర్గ ఎన్నిక అనంతరం కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా గౌరవ అధ్యక్షులు: భూక్యా రమేష్,**జిల్లా అధ్యక్షులు:** ఎన్. రాజేశ్వర్, **జిల్లా కార్యదర్శి:** శివకుమార్, **జిల్లా ఉపాధ్యక్షులు:** ముత్తన్న, **కోశాధికారి:** శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్.ఎన్. రెడ్డి, నారాయణ, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఉపాధి శిక్షణ

పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 5 (నినాదం): పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ నందు పి.ఎం.కే.వి.వై,ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన క్రింద ఈ క్రింద తెలుపబడిన ట్రేడ్స్‌లలో స్వల్ప కాలిక శిక్షణకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.. సి.ఎన్.సి ఆపరే టర్ వి.ఎం.సి,. ఎలక్ట్రికల్ వెహికల్ సర్వీస్ లీడ్ టెక్నీషి యన్, .త్రీడి ప్రింటింగ్ ఆపరేటర్షి స్వల్ప కాలిక ట్రైనింగ్ కోర్సులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు క్రింద తెలు పబడిన డ్రువపత్రాల ప్రతులు ,బయోడేటా సమర్పించవ లసిన, విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు,కుల ధృవీకరణ పత్రం,బ్యాంక్ పాస్ బుక్,తాజా ఫోటోలు 2. కావున ఆసక్తి గల అభ్యర్థులు ప్రభుత్వ ఐ.టి.ఐ పెద్దపల్లిలో సంప్రదించ గలరు. (6303662956, 8500467552, పి.ఎం. కె.వి.ట్రైనింగ్ కొరకు ఎన్రోల్మెంట్, ఆన్లైన్ అప్లై చేయుటకు నేడు చివరి రోజు. రేపటి నుంచి క్లాసులుకాను న్నాయి. ఆధార్,ఇనబ్లేడ్ బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి అని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ తెలిపారు.

ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్ల పంపిణీ

కల్వకుర్తి, మార్చి 5 (నినాదం) : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా కడ్తాల్, ఆమనగల్, మాడ్గుల్,తలకొండపల్లి,కల్వకుర్తి, వెల్దండ మండ లాల్లో దాదాపు 3,600 కు పైగా ముస్లిం మైనారి టీ కుటుంబాలకు ఖర్జూర పండ్ల పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలిగిస్తుందని అన్నారు.ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు ఆత్మశుద్ధికి,ఆధ్యాత్మిక సాధనకు నిదర్శనమని తెలిపారు,ప్రతి రోజు ఉప వాసాలు ఆచరిస్తూ మనసును పవిత్రంగా ఉంచు కోవడం, ప్రేమ, కరుణ, దానం వంటి గొప్ప విలువలను ఆచరణలో పెట్టడం రంజాన్ మాసం గొప్పతనమని,ఈ పవిత్ర సమయంలో తనవంతు

చిరు కానుకగా ముస్లిం మైనారిటీ సోదరులకు ఖర్జూర పండ్లను పంపిణీ చేయడం ఎంతో ఆనం దంగా ఉందని తెలిపారు,మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తనవంతు తోడ్పా టును అందిస్తానని హామీ ఇచ్చారు.పవిత్ర రం జాన్ మాసం ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐశ్వ ర్యం నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమా లలోస్థానిక ముస్లిం మైనార్టీ నాయకులతో పాటు ఆయా మండలాల ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,రఘు, లింగం,గణేష్, యాద య్య, విజయ్,శ్రీపతి,శేఖర్,నాగిళ్ళ శివ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 6
మార్చి 2026

విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి ఎంతో కీలకం

-కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల ప్రతినిధి మార్చి 5 (నినాదం): విద్యార్థుల భవిష్యత్తు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు పదోతరగతి ఎంతో కీలకంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని అన్ని విద్యాసంస్థల 10వ తరగతి విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల నిపుణులతో జూమ్ మీటింగ్ ద్వారా ఆయా సబ్జెక్టుల్లోని ముఖ్యాంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో వచ్చిన మార్కులను పరిశీలించగా ఎక్కువగా గణితం, హిందీ, తెలుగు సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు వచ్చాయన్నారు. అలాగే ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులను ఆధారంగా చేసుకుని విద్యార్థులను ఏ, బి, సి, డి కేటగిరీలుగా విభజించడం జరిగిందన్నారు. ఈనెల 14 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తుండడంతో ప్రధానంగా సి, డి కేటగిరీలలో ఉన్న విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల నుంచి అడిగే ముఖ్యమైన అంశాలను తెలియజేసేందుకు నిపుణులచే అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు చాలా తక్కువ సమయం ఉండడంతో విద్యార్థులు గత ఐదు సంవత్సరాలుగా ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో అడిగిన ప్రశ్న పత్రాలను పరిశీలించి వాటిలో నుంచి ఎక్కువసార్లు అడిగిన ప్రశ్నలను సాధన చేస్తే సి, డి కేటగిరీలలో ఉన్న విద్యార్థులు కూడా మంచి మార్కులతో పాస్ అవుతారన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా టాప్ 15 లో ఉండాలి...

జోగులాంబ గద్వాల జిల్లా పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 2024 - 2025 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 26వ స్థానంలో, 2023-2024 విద్యా సంవత్సరంలో 31 వ స్థానంలో ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మన జిల్లా కనీసం టాప్ -15 లో ఉండేలా ఫలితాలు రావాలంటే ఆయా విద్యాసంస్థల ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్షకు నాలుగైదు రోజులు ఖాళీ ఉండటంతో ఆ సమయంలోను వివిధ సబ్జెక్టుల్లోని ముఖ్యమైన ప్రశ్నలను గురించి పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు కూడా తప్పనిసరిగా పరీక్షల మధ్యన వచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు తమ విద్యాసంస్థల్లో ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు తెలియజేసే ముఖ్యమైన అంశాలను శ్రద్ధగా సాధన చేసి మంచి మార్కులు పొందాలని ఆకాంక్షించారు.

ఒత్తిడి, భయాన్ని వీడేందుకు ధ్యానం సాధన చేయాలి...

పరీక్షలనగానే కొంతమంది విద్యార్థులు ఒత్తిడికిలోనై ఇబ్బంది పడుతున్నారని, భయాన్ని వీడేందుకు కొంత సమయాన్ని ప్రశాంతంగా ధ్యానం చేసేందుకు కేటాయించాలన్నారు. ఫలితంగా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరిగి తాము చదివిన పాఠ్యాంశాలు బాగా గుర్తు ఉంటాయన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో గత విద్యా సంవత్సరంలో రెండు శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదన్నారు. విద్యార్థులు పరీక్షలకు చిన్న చిన్న కారణాలతో గైర్హాజరు కావడం వలన ఆ ప్రభావం సంబంధిత విద్యాసంస్థల పాస్ శాతంపై పడుతుందన్నారు. ప్రతి విద్యాసంస్థలో వంద శాతం ఫలితాలు రావాలంటే ప్రతి విద్యార్థి అన్ని పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులను సంబంధిత పాఠశాలలో ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా కలిసి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటిస్తే మంచి మార్కులు...

విద్యార్థులు పరీక్షలు ముగిసే వరకు సెల్ ఫోన్స్ కు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకుంటూ, వేసవిని దృష్టిలో ఉంచుకొని తగినంత నీళ్లు తాగాలన్నారు. కనీసం 6 నుంచి 8 గంటల పాటు నిద్ర పోవాలని, రాత్రివేళ నిద్రపోకుండా మేలుకొంటే పరీక్ష రాసే సమయంలో ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థులకు అనుకోకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా అవసరమైన వైద్య సహాయం అందించబడుతుందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్స్ తో పాటు మంచి పెన్నులు, ఇతర అవసరమైన విద్యాసామాగ్రిని సిద్ధంగా ఉంచుకొని పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్దేశిత సమయం కంటే ముందుగానే చేరుకొని పరీక్ష సమయం ముగిసేంతవరకు అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలని సూచించారు. సమయం మిగిలితే రాసిన జవాబులన్నింటిని సరిచూసుకోవాలని, ఆయా సమాధానాలకు అవసరమైన శీర్షికలు, ఉపశీర్షికలు పెట్టడం వలన మంచి మార్కులు సాధించవచ్చన్నారు. మంచి చేతి వ్రాత కూడా ఎక్కువ మార్కులు సాధించేందుకు ఉపకరిస్తుందన్నారు.

500కు పైగా మార్కులు సాధించాలి...

జిల్లాలోని మండలాల వారీగా, కేజీబీవీలు, గురుకులాలు, జడ్పిహెచ్ఎస్, తదితర కేటగిరీల వారీగా పదవ తరగతి పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు సైకిళ్లను బహుమతిగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. జిల్లా విద్యాశాఖ సౌజన్యంతో జిల్లాలోని అన్ని విద్యాసంస్థల పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేందుకు తాను స్వయంగా రాసిన కలెక్టర్ సర్ లేఖను అందించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ఈ లేఖలోని ఏడు ముఖ్యాంశాలను చదివి ప్రేరణ పొందాలని ఆకాంక్షించారు. 500కు పైగా మార్కులు సాధించేందుకు కృషి చేయాలి.జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులు ఎక్కువ శాతం 500 కు పైగా మార్కులు సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు విద్యాసంస్థల విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ వారి మార్కుల లక్ష్యాన్ని సబ్జెక్టుల వారీగా అడిగి తెలుసుకున్నారు.

బాల్కొండ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

-ఆర్మూర్ మజ్లిస్ పార్టీ అధ్యక్షులు జహీర్ అలీ డిమాండ్

ఆర్మూర్, మార్చి 5 (నినాదం): బాల్కొండ నియోజకవర్గం లోని మైనార్టీ కి చెందిన యువకులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ మజ్లిస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జహీర్ అలీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాల్కొండ మండల కేంద్రానికి చెందిన ఇర్ఫాన్ తోపాటు మరో ముగ్గురు ముస్లిం యువకులను చిన్న వివాదం పట్ల పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని దాడికి దిగారని మహమ్మద్ జహీర్ అలీ ఆరోపించారు. అరెస్ట్ అయినా యువకులు రంజాన్ లో ఉపవాస దీక్షలో ఉన్నప్పటికీ, ఎలాంటి కనికరం లేకుండా వారిపై దాడికి దిగడం సమాజసం కాదని, వివాదాన్ని పరిష్కరించాల్సిన పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రభుత్వం అమలు చేసినప్పటికీ అవేమీ అమలు చేయకుండా బాల్కొండ ఎస్సై ముగ్గురు యువకులపై దాడికి దిగడం సరైంది కాదన్నారు. బాల్కొండ ఎస్సై ముస్లిం యువకుల పట్ల వ్యవహరించిన తీరుపై బాధిత యువకులతో పాటు ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కి ఫోన్ ద్వారా సమాచారం అందించగా, ఆయన ఆదేశాల మేరకు జిల్లా సీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

ఆర్డిఓను కలిసిన బిజెపి నాయకులు

చేవెళ్ల మార్చి 5 (నినాదం):- నూతనంగా చెవెళ్ల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన పార్థసింహ రెడ్డిని 10 వ వార్డ్ కౌన్సిలర్ దయాకర్, డాక్టర్ వైభవ్ రెడ్డి , బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెలి అనంత రెడ్డి బీజేపీ చెవెళ్ల మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు..

విద్యా కమిషన్ సిఫారసులపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి

-టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి

మధిర, మార్చి 4 (నినాదం):
తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సమర్పించిన విద్యా విధాన పత్రం-2026 ను అమలు చేసే ముందు ఉపాధ్యాయ సంఘాలతో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్చించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం మధిర కన్వీనర్ ఏ వినోద రావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, ఈ వీరయ్యలు డిమాండ్ చేశారు. ప్రాంతీయ కార్యాలయం మధిర నందు జరిగిన మండల ఆఫీస్ బ్యానర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ కమిషన్ సిఫార్సుల్లో కొన్ని ప్రభుత్వ విద్యారంగానికి మేలు చేసేవిగా ఉన్నప్పటికీ, ఉపాధ్యాయులకు సంబంధించి కమిషన్ చేసిన సిఫారసులు చాలా వరకు అభ్యంతర కరంగా ఉన్నాయని తెలిపారు. ఆ సిఫారసులు ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని, ఇలాంటి సిఫారసుల విషయంలో విద్యా కమిషన్ చైర్మన్ పునరాలోచించుకోవాలని కోరారు. కమీషన్ సిఫారసులు ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని పెంచేవిగా, ఎక్కువమంది ఈ వృత్తిలోకి వచ్చే విధంగా ఉండాలంటే ఎక్కువ వేతనాలు ఉండాలని జాతీయ విద్యా కమిషన్ (కొఠారి కమిషన్) సూచనలకు భిన్నంగా సిఫారసు చేశారని విచారం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘాలు సాధించుకున్న అరకొర సౌకర్యాలను కూడా కమిషన్ చాలా ఎక్కువ అనే దృష్టితో వ్యాఖ్యానించడం సరికాదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల వేతనాలు ప్రత్యేకంగా ప్రభుత్వాలు ఇచ్చేవి కావని, రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ వర్తించేలా పి.ఆర్.సి సిఫార్సుల మేరకే ఇస్తారని గుర్తు చేశారు. ఆ విషయాన్ని మరచి వేతనాల తగ్గింపు, అప్రెంటిస్ విధానాన్ని సిఫార్సు చేయటం ఏమాత్రం సమర్థనీయం కాదని అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలో అధికారులుగా ఉన్న వారి వేతనాలతో, సౌకర్యాలతో, పదోన్నతి అవకాశాలతో పోల్చి చూసినప్పుడు ఉపాధ్యాయుల వేతనాన్ని ఆర్థిక కోణంలో కాకుండా సామాజిక హోదా కోణంలో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అనేక శాఖలో క్రింది స్థాయి ఉద్యోగిగా నియామకమై పదవీ విరమణ పొందే లోపు ఉన్నతాధికారిగా పదోన్నతులు పొందగలిగే అవకాశం ఉందని, ఉపాధ్యాయులు మాత్రం ఒకే హోదాతో పని చేస్తారని గుర్తు చేశారు. అందువల్ల వారికి ఇచ్చే వేతనాన్ని ఆర్థిక కోణంలో కొలవడం సరికాదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కేల్స్ రద్దు, 100% ప్రధానోపాధ్యాయుల పదోన్నతులతో 50 శాతం రద్దు, ఉపాధ్యాయుల పదోన్నతులకు పనితీరును కొలమానంగా తీసుకోవాలని సిఫార్సుల పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి సిఫారసులను కార్పొరేట్ సంస్కృతి లో భాగంగా చూడాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. పాఠశాలల మౌలిక వసతుల విషయంలో, ముఖ్యంగా ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం, విద్యా రంగానికి 18 శాతం బడ్జెట్ కేటాయింపు, శిశు కేంద్రీకృత విద్యా విధానం లాంటి సిఫారసులను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అయితే కమిషన్ సిఫారసులతో విద్యారంగానికి ఒరిగేదేమీ లేదని వాటిని అమలు పరచడంలో ప్రభుత్వాల చిత్త శుద్ధి పై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. కమిషన్ సిఫారసులను అమలు చేయాలంటే ప్రస్తుతం ఉన్న 7.5% బడ్జెట్ ను 15% తగ్గకుండా పెంచాలని విద్యారంగానికి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కనీసం 15 శాతానికి తగ్గకుండా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రాంతీయ కార్యాలయం కోశాధికారి మహమ్మద్ రఫీ, మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కాజా, సునీత, కోశాధికారి బి చెన్నయ్య, కార్యదర్శులు జి బి ఎం ఎస్ రాణి, జి విజయలక్ష్మి, డి కవిత, చెదే రాణి, మల్ల రాజు, ఊట్ల కొండలరావు, లంక నాగేశ్వరరావు, బొబ్బిళ్ళ పాటి రమేష్, షేక్ లాల్ అహ్మద్, డి మహేంద్ర కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి భారీ విరాళం

-జిల్లా యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి

చేవెళ్ల మార్చ్ (నినాదం):-
ఆధ్యాత్మిక ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి జిల్లా యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. గురువారం,చేవెళ్ల మండలంలోని నాంచెరి గ్రామంలో ఉన్న మల్లన్న, బీరప్ప గుడి అభివృద్ధి కోసం డాక్టర్ వైభవ్ రెడ్డి తన వంతుగా రూ.50,000 లను ఆలయ అభివృద్ధి కి విరాళంను గ్రామ సర్పంచ్ అశోక్ అందజేశారు.అలాగే కొత్తపల్లి గ్రామంలోని ఈదమ్మ గుడి నిర్మాణం అభివృద్ధి కార్యక్రమాల కోసం మరో రూ.50,000లను విరాళంగా బీజేపీ నాయకులు ప్రకాశ్ గౌడ్ కి అందించి తన సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు డాక్టర్ వైభవ్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి ఆయన చేసిన సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.

పరీక్షల సమయంలో నిమిషం లేటు విధానాన్ని తొలగించాలి

ఆర్మూర్, మార్చి 5 (నినాదం): ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు వార్షిక పరీక్షల కాలం సందర్భంగా పరీక్షల సమయంలో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, విద్యార్థులను ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు విద్యార్థుల పరీక్షల సమయంలో నిమిషం లేటు విధానాన్ని వెంటనే తొలగించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూత్ ప్రాజెక్టు ఆర్గనైజేషన్, దక్షిణ ఆస్యమైత్రి సదస్సు అధ్యక్షులు సత్య గౌడ్, జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సామాజిక సాంస్కృతిక అధ్యక్షులు బి. ఆర్.నర్సింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి గురువారం పత్రికల ద్వారా విడుదల చేసిన ఒక ప్రకటనలో విన్నవిస్తూ కోరారు. కాళ్లు పట్టుకుంటాం సార్, పరీక్ష రాయనివ్వండి సార్, అని కాళ్లు పట్టుకుంటున్న విద్యార్థిని, విద్యార్థుల ఇబ్బందులు, చాలా చోట్ల హాల్ టికెట్లు ఇచ్చే దిక్కు లేదుగానీ, అలాంటి దిక్కుమాలిన నిమిషం నిబంధన మాత్రం ఘనంగా చెప్పుకునే మైండ్ లెస్ విద్యాశాఖ అధికారులకు జోహార్లు అని పేర్కొన్నారు. ఇట్టి నిబంధనలను సమర్థించే పెద్దమనుషులకు, మరి మరి జోహార్లు అంటూ తెలిపారు. ఏళ్ల తరబడి కోర్టులలో న్యాయం లేటు, నిమిషం లేట్ అయిన పరీక్షకు రానివం అనే నిబంధన అధికారుల అమానుష తత్వానికి ప్రతిక అని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ అజ్ఞానానికి, పరాకాష్ట అహంకారానికి నిదర్శనం అన్నారు. అర్థరహితమైన ఈ నిబంధన కొనసాగడం అహేతుకం, తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు, విద్యా సంస్థలు కూడా నిరసన పెద్ద ఎత్తున తెలియజేయాలని కోరారు. ఒక విద్యార్థి పరీక్ష పది నిమిషాలు లేటుగా వెళ్తే, అతడి టైం అతడే నచ్చబోతాడు, దానిని మాల్ ప్రాక్టీస్ కింద, దారుణ నేరంగా పరిగణించి పరీక్షకి హాజరు కాకుండా ఆపేయడం సిగ్గుచేటు అన్నారు. ఒక రైలు, ఒక బస్సు టైం కు నడవదు, ఒక మీటింగ్ కి ఒక నాయకుడు చెప్పిన టైం కు రాలేరు, ప్రభుత్వం చెప్పిన ఏ పని, ఏ హామీ సకాలంలో అమలు కాదు, అంతెందుకు ఏ రెండు వాచీలు ఒకే టైము చూపించవు, పరిస్థితి అడుగడుగున ఉన్న ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో విద్యార్థికి మాత్రం పరీక్షకు నిమిషం కూడా లేట్ అవ్వకూడదు అనడం దారుణం అన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆఫీసుల్లో ఫైళ్ల జాప్యం, తరతరాలుగా ప్రభుత్వ అధికారులు విధులకు రావడం లేటు, కానీ పరీక్షలకు ఒక నిమిషం లేట్ అయితే అవకాశం కోల్పోవడం మేన, ఇదెక్కడి సమంజసం, ఇది అన్యాయం కాదా? నిమిషం లేటు అనేది నిర్ణయించేది ఎవరు? ప్రిన్సిపల్ దా? పైవన్నీ ఒకే టైం చూపిస్తున్నాయా? విద్యా విధానమే బాగోలేదని ఆవేదపడుతుంటే, ఈ నిమిషం అర నిమిషం గోలేమిటి ఆలోచించండి బుర్ర తక్కువ అధికారులు? దయచేసి ఒక నిమిషం నిబంధనలను తొలగించి ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు అట్టి నిబంధనలను రద్దుచేసి, పరీక్షలు లేట్ అయినప్పటికీ రాసే అవకాశం కల్పించాలి, ప్రతి పౌర హక్కుల సంఘాలు ప్రభుత్వం స్పందించే వరకు షేర్ చేసి ప్రశ్నించాలని సత్యా గౌడ్, బి.ఆర్.నర్సింగ్ రావులు విజ్ఞప్తి చేస్తూ కోరారు.

ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అన్ని విధాలుగా సహకరిస్తాం

-ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో మేలు

ఆర్మూర్, ఫిబ్రవరి 5-(నినాదం): ప్రకృతి వ్యవసాయం పై రైతులు అవగాహన పెంపొందించుకుని, ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించే శిక్షణ తరగతుల లో ప్రకృతి వ్యవసాయం లో శిక్షణ పొంది రైతులు ప్రకృతి వ్యవసాయం సాగు చేయాలని, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అన్ని విధాలుగా సహకరిస్తామని శెట్టిపల్లి సర్పంచ్ పెగడ విజయ్ కుమార్, ఉప సర్పంచ్, మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారి హరీష్ లు అన్నారు. గురువారం రోజున నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గశీ మోర్తాడ్ మండలంలోని సేట్పల్లి గ్రామంలోని మహిళా సంఘ భవనంలో మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శెట్టిపల్లి గ్రామ రైతులకు స్థానిక సర్పంచ్ పెగడ విజయ్ కుమార్, అధ్యక్షతన, ఉప సర్పంచ్ వ్యవసాయ అధికారి హరీష్ రైతులకు ప్రకృతి వ్యవసాయం అమలుపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం అవగాహన,శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏ.వో. హరీష్ మాట్లాడుతూ, రైతులు ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం, బీజామృతం తయారీ విధానం, మల్చింగ్ పద్ధతులు, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే మార్గాలు, భూమి ఆరోగ్య పరిరక్షణ అంశాలపై రైతులకు విస్తృతంగా, ప్రయోగాత్మకంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా శిక్షణ తరగతులలో క్షుణ్ణంగా వివరించారు. రైతులకు నిర్వహించే శిక్షణ లను, అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకొని పంటల సాగులో తక్కువ పెట్టుబడి, అధిక దిగుబడి పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మహేష్, కార్యదర్శి, కారోబార్, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పెన్నుల పంపిణీ



గద్వాల ప్రతినిధి మార్చి 5(నినాదం): జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గాయత్రి శ్రీనివాసులు గురువారం పెన్నులు పంపిణీ చేశారు.ఆంధ్రప్రదేశ్ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినవల్లి ఆలయ ఈవో మరియు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎండోమెంట్ శ్రీ సత్యనారాయణరాజు గారు కోరిక మేరకు వారు పంపిన పెన్నులు శాంతినగర్ కు చెందిన సామాజిక సేవకులు గాయత్రి శ్రీనివాసులు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మదిలేటి, ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, నబిరసూల్ ,రామాంజనేయులు ,మల్లేష్ , జావిద్, తెలుగు ఉపాధ్యాయుడు హనుమంతు, నాగశేషన్ ,మదులేటి మరియు మహిళ ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం సత్యనారాయణ రాజు కి చరవాణి ద్వారా ధన్యవాదాలు తెలియజేశారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు పోస్టర్ ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



గద్వాల ప్రతినిధి మార్చి 5(నినాదం): తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.గురువారం ఐడిఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో 202627 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల ప్రవేశాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 202627 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు హకీంపేట్, కరీంనగర్,ఆదిలాబాద్, హనుమకొండలో నాలుగో తరగతి ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక ప్రక్రియను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యార్థులు తమ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా 26-02-2026 నుండి 04-03-2026 వరకు స్తం౦ర్.వశ్రీఖఅస్త్రుఖు.స్తశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.ఎంపిక ప్రక్రియ మూడు దశల్లో జరుగుతుందని వివరించారు. నాలుగో తరగతి ప్రవేశాలకు 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించిన,8 నుండి 9 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. విద్యార్థులు జనన ధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు,కుల ధృవీకరణ పత్రం,స్కూల్ ప్రోగ్రెస్ కార్డు/బోనాఫైడ్,పాస్పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.మండల స్థాయి ఎంపికలు 13-03-2026 నుండి 17-03-2026 వరకు, మండల విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయి ఎంపికలకు అర్హులు అవుతారని తెలిపారు.జిల్లా స్థాయి ఎంపికలు 28-03 -2026 నుండి 01-04- 2026 వరకు ఉంటాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపికలు 27-04-2026 నుండి 01-05-2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎంపికల సమయంలో ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్,800 మీటర్ల రన్,6x10 మీటర్ల షటిల్ రన్,మెడిసిన్ బాల్ త్రో,వర్టికల్ జంప్,ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ వంటి క్రీడా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తైన అనంతరం 2026 మే 13 మరియు 14 తేదీలలో కౌన్సెలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు.కౌన్సెలింగ్‌లో ఎంపికైన విద్యార్థులు 12 జూన్ 2026 రోజు సంబంధిత క్రీడా పాఠశాలలకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఓ శ్రీనివాసరావు,జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి సంక్షేమంకు ప్రభుత్వం కృషి

-ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన, గ్రంధాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

చేవెళ్ల మార్చి 5(నినాదం):-
పేదల అభివృద్ధి సంక్షేమను కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సమస్యల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం, షాబాద్ మండలంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. అనంతరం అప్పారెడ్డి గూడ గ్రామంలో కరెంట్ లైన్ ఏర్పాటు, వాటర్ ప్లాంట్ ప్రారంభించారు.. ఈ నేపథ్యం లో వారు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఏ ఈ శ్రీనివాస్ ,సరదా నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సర్పంచులు సందీప్ గౌడ్, నవనీత స్వామి, శాంతమ్మ యాదయ్య,సవిత సుభాష్ చంద్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి ,అశ్విని, కిషోర్ ,నర్సింహా రెడ్డి ,సంజీవ్ రెడ్డి,సూర్య ,రఫీక్ ,శేఖర్ ,దయాకర్, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాలుగోన్నారు..

రాంపల్లి అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద ప్రయాణికులు ఇబ్బందులకు గురి

-గ్రామస్తులు ట్రాఫిక్ సిఐకి శివ శంకర్‌కి ఫిర్యాదు

కీసర, మార్చ్ 5 (నినాదం):
కీసర సర్కిల్, నాగారం డివిజన్, రాంపల్లి గ్రామం అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామస్తుల ఫిర్యాదు ప్రకారం...రాంపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద (రాంపల్లి సర్కిల్) ఏర్పడుతున్న తీవ్రమైన ట్రాఫిక్ సమస్యను గుర్తించి, స్పందించిన ట్రాఫిక్ సిఐ శివ శంకర్ కి గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఇట్టి ట్రాఫిక్ సమస్యపై చేసిన మనవిని ఆలకించి, కేవలం ఒక్క రోజులోనే స్పందించి గురువారం సాయంత్రం స్థలాన్ని స్వయంగా పరిశీలించడానికి రావడం పట్ల తాము ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పట్ల ఉన్న శ్రద్ధ, నిబద్ధత నిజంగా అభినందనీయం అని గ్రామస్తులు యువత కొనియాడారు. ఈ సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న ఈ తక్షణ చర్య వల్ల రాంపల్లి ప్రజలు, వాహనదారులకు ఎంతో ఉపశమనం లభించనుదాని, ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆశిస్తున్నామనీ, ఈ విషయంలో సహకరించినందుకు సిఐ శివ శంకర్ కి మరోసారి గ్రామస్తులు, యువత ధన్యవాదాలు తెలిపారు.

మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

-అల్లిపూర్ సర్పంచ్ కోదాటి సాయికిరణ్
-వార్షికోత్సవానికి హాజరైన సర్పంచ్



సుల్తానాబాద్, మార్చ్ 05(నినాదం):
మల్లన్న స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండా లని అల్లిపూర్ సర్పంచ్ కోదాటి సాయికిరణ్ ప్ర త్యేక పూజలు నిర్వహించారు. గురువారం సు ల్తానాబాద్ మండలం అల్లిపూర్ గ్రామంలో గ్రామ యాదవ శ్రేణుల ఆధ్వర్యంలో మల్లన్న ఆలయం లో వార్షికోత్సవ పట్నాలు ఘనంగా నిర్వహించా రు.